రామప్ప సరస్సు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర టీఎస్

గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

వెంకటాపూర్, ఆగస్టు 25 : మండలంలోని పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని ఈ నెల 27న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ సందర్శించనున్న నేపథ్యంలో కలెక్టర్ దివాకర అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రామప్ప ఆలయం, పార్కింగ్, సరస్సు, బోటింగ్, కాటేజీలను పరిశీలించారు. గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సంపత్‌రావు, ఇరిగేషన్ ఎస్ఈ విజయభాస్కర్, డీఈ రవీందర్, డీఎంహెచ్‌వో అల్లం అప్పయ్య, మండల ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి, టూ రిజం అధికారులు నాథన్, తహసీల్దార్ సదానందం, ఆర్ఐ రమేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో వ్యాస్‌చందర్, ట్రాన్స్‌కో మల్చూర్ నాయక్, ఏఈ సురేశ్, సీఐ శంకర్, ఎస్సై సతీశ్ పాల్గొన్నారు.

కోటగుళ్లలో భారీ ఏర్పాట్లు..

గణపురం : గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ పర్యటన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీభవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను సందర్శించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరె ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా కోటగుళ్లలో పారిశుద్ధ్య పనులు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డీఎల్‌పీవో వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. కాగా,పర్యటనలో భాగంగా ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మొక్కలు నాటనున్నారు. కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, విజేందర్, హేమంత్, రాకేశ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, ఆగస్టు 25 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ఆదివారం విద్యార్థులు, భక్తులు, పర్యాటకులతో సందడిగా మారింది. వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ చరిత్ర, శిల్పకళ విశేషాలను తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.

రామప్పలో పూజలు చేస్తున్న భక్తులు

గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

తిమ్మంపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మంగపేట, ఆగస్టు 25 : మండలంలోని తిమ్మంపేట జడ్పీ హైస్కూల్‌లో 1986-87లో పదో తరగతి అభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. తమకు విద్యబోధించిన ఆనాటి గురువులకు జ్ఞాపికలు ఇచ్చి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే, పాఠశాలకు మైక్‌సెట్, సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు.

10 లీటర్ల గుడుంబా పట్టివేత

మహదేవపూర్, ఆగస్టు 25: మండల కేంద్రంలో 10 లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సొన్నారి రమాదేవి ఇంటి వద్ద గుడుంబాను విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. అక్కడ 10 లీటర్ల గుడుంబాను గుర్తించి, రమాదేవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను.
Cell: 8121225656, 8885558638.
NTW-320314

TO-LET

★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వెంకటాపురం(నూగూరు) : కుటుంబ సమేతంగా నెత్తిన బోనాలతో వెళ్తున్న ప్రజలు

ములుగురూరల్ : డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ఆలయానికి వెళ్తున్న గ్రామస్తులు

గ్రామాల్లో బోనాల సందడి

ములుగురూరల్/వాజేడు/వెంకటాపురం(నూగూరు)/ఏటూరునాగారం, ఆగస్టు25 : ములుగు జిల్లా వ్యాప్తంగా ఆదివారం పలు గ్రామాల్లో బోనాల సందడి నెలకొంది. ములుగుతో పాటు మల్లంపల్లి, మహ్మద్‌గౌస్‌పల్లి, ఇంచర్ల, జంగాలపల్లి, దేవగిరిపట్నం పత్తిపల్లి, కాసింపేట గ్రామాల్లో ప్రజలు పోచమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనంగా నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య ఆలయాల వద్దకు చేరుకుని బోనంతో పాటు చీరె, సారెలను సమర్పించారు. అలాగే, వాజేడు మండలం గుమ్మడిదొడ్డి, పెద్దగొల్లగూడెం, వెంకటాపురం(నూగూరు) మండల కేంద్రంతోపాటు శివాపురం, పెరికవీధి, నాయకులగూడెం గ్రామాల్లో ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాగా, ఏటూరునాగారం మండలంలో ముత్యాలమ్మ, మహాలక్ష్మీ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.

వాజేడు : గుమ్మడిదొడ్డిలో బోనాలతో వస్తున్న మహిళలు

ఏటూరునాగారంలో..

వాజేడు : పెద్దగొల్లగూడెంలో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు25 : లారీ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండలంలోని కొండాపురం శివారులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం వెల్మకంటి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కొంక రమేశ్(39) శనివారం సాయంత్రం ఒంటి చింతలగూడెం ఇసుక ర్యాంప్‌లో ఇసుక లోడింగ్ కోసం వచ్చాడు. ఇసుక లోడ్ చేసుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో కొండాపురం శివారుకు చేరుకోగానే సాయంత్రం 6 గంటల సమయంలో గుండెనొప్పికి గురై లారీని రోడ్డు పక్కకు నిలిపాడు. నొప్పి ఎక్కువ కావడంతో సీటులోనే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతిరావు వివరించారు.

చెట్టును ఢీకొట్టిన ఆటో.. ఒకరికి గాయాలు

గోవిందరావుపేట, ఆగస్టు 25 : మండలంలోని పస్రా శివారులోని చెక్‌పోస్టు వద్ద అదుపు తప్పి ఓ ఆటో చెట్టును ఢీకొట్టింది. వివరాలలోకి వెళితే.. ఖమ్మం సమీపంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన తోట ప్రతాప్ తన బంధువులతో కలిసి ఏటూరునాగారంలో ఉంటూ ప్లాస్టిక్ సామన్లు, దుప్పట్లు విక్రయిస్తుండే వాడు. ఈ క్రమంలో ఆదివారం ప్రతాప్ ఆటో నడుపుకుంటూ హనుమకొండకు వస్తున్న క్రమంలో పస్రా సమీపంలోని చెక్‌పోస్టు వద్ద అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో అతడికి పలు చోట్ల గాయాలయ్యాయి. వెంటనే 108 ఈఎన్‌టీ నరేశ్, పైలట్ దొంగరి సైదులు ములుగు దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎంకు తరలించినట్లు సిబ్బంది పేర్కొన్నారు.

కారు, బైక్ ఢీ కొని ఇద్దరికి..

ఏటూరునాగారం, ఆగస్టు 25 : మండలంలోని జీడివాగు సమీపంలో ఆదివారం సాయంత్రం కారు, ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన వారు మంగపేట మండలం బాలన్నగూడేనికి వెళ్లి వస్తుండగా జీడివాగు సమీపంలో ఎదురుగా బైక్ రావడంతో సడన్ బ్రేడ్ వేశారు. దీంతో కారు పల్టీ కొట్టినట్లు తెలుస్తోంది. కారులో ఉన్న వారిని అద్దాలు పగులగొట్టి బయటకు తీస్తుండగా లక్ష్మి అనే మహిళ తలకు గాయాలు కావడంతో సామాజిక వైద్యశాలకు తరలించారు. అలాగే బైక్‌పై వెళుతున్న ఆదినారాయణకు కూడా స్వల్పంగా గాయాలయ్యాయి.

పట్టుకున్న లారీతో సీఐ, ఎస్సై, సిబ్బంది

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ సీజ్

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 25 : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సీఐ బండారు కుమార్, ఎస్సై తిరుపతిరావు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ టీఎస్ఎంసీ అధికారుల సమాచారం మేరకు మండలకేంద్రంలోని శివారులో వాహనాలను తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన నూనవత్ సురేశ్, పట్లావత్ శ్రావణ్ ఒంటిచింతగూడెం ఇసుక ర్యాంపులో ఫేక్ నంబర్ ప్లేట్‌తో లారీలో ఇసుక లోడింగ్ చేసుకొని హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నామని చెప్పారు. వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి, లారీని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

మూడు కిలోల గంజాయి పట్టివేత

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 25 : మండలంలో గంజాయి విక్రయించే ముగ్గురిని పోలీసులు పట్టుకొని, వారి వద్ద ఉన్న మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సీఐ బండారు కుమార్ ఎస్సై తిరుపతిరావుతో కలిసి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా యాటపాక మండలం గోగుబాక గ్రామానికి చెందిన చింత నాగేందర్‌ప్రసాద్, అదే మండలం నెల్లిపాకకు చెందిన తిరువీదుల ప్రవీణ్, కనకం దుర్గా ప్రసాద్ రెండు బైక్‌లపై 3.695 కేజీల గంజాయిని మండలానికి తీసుకువస్తున్నారు. పోలీస్ తనిఖీల్లో వారు పట్టుబడ్డారు. గంజాయి విలువ రూ.92,375 ఉంటుందని, నిందితుల నుంచి గంజాయిని, రెండు బైక్‌లు, రెండు స్మార్ట్‌ఫోన్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు వివరించారు.

పట్టుకున్న గంజాయిని చూపిస్తున్న సీఐ, ఎస్సై

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మంగపేట ఆగస్టు 25 : మండలంలోని కొత్త మల్లూరులో ఆదివారం రెబ్బల రాములుకు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. ఆదివారం రాములు మోటర్ చైన్ బ్లాక్ పని కోసం బయటకు వెళ్లగా, భార్య రమ స్థానిక మహిళలతోపాటు బోనమెత్తుకొని గుడికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు వ్యాపించడంతో వారి కూతురు కల్యాణి ఇంటర్ సర్టిఫికెట్లు, ఇంట్లో దాచి ఉంచిన రూ 90వేల నగదు, రెండున్నర తులాల బంగారం, 25 తులాల వెండి, దుస్తులు, మంచాలు, వంట సామగ్రి మొత్తం కాలిపోయాయి. సుమారు రూ.5లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. విషయం తెలుసుకున్న మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ప్రమాద స్థలాన్ని పరిశీలించి, రూ.5వేల ఆర్థికసాయం అందించారు. సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

మంటల్లో కాలిన సామగ్రి

నర్సింగరావుకు నివాళి

ములుగురూరల్, ఆగస్టు 25 : తుడుందెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ దబ్బకట్ల నర్సింగరావు 4వ వర్ధంతిని రాయినిగూడెంలో ఆదివారం తడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు, పీసా మొబిలైజర్ వజ్జ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులు నర్సింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింగరావు సతీమణి దబ్బకట్ల సమ్మక్క, నాయకులు తవిటి నారాయణ, చెరుకుల రాకేశ్, మాజీ సర్పంచ్ స్వామి, వివిధ పార్టీల నాయకులు దేవేందర్‌రావు, నవీన్, గుడెల్లి ఓదేలు, గుండెమీది వెంకటేశ్వర్లు, గ్రామస్తులు రాజన్న, పాపయ్య, లక్ష్మి, రజిత, కన్నక్క, బన్ని, విన్ని, రాజు, రంజిత్, స్వామి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న తుడుందెబ్బ నాయకులు

'డిప్యుటేషన్లపై డీఈవో క్లారిటీ ఇవ్వాలి'

మాట్లాడుతున్న చాప బాబు, వాసుదేవరెడ్డి

గోవిందరావుపేట, ఆగస్టు 25 : టీచర్ల సర్దుబాటు ప్రక్రియకు ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయకుండా జిల్లా విద్యాశాఖ అధికారి ఏకపక్షంగా వ్యవహరించడం తగదని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు చాప బాబుదొర అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీచర్ల సర్దుబాటు ప్రక్రియకు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మ్యూచువల్ సర్దుబాటు పేరుతో డీఈవో అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. డిప్యూటేషన్లను ఏ నిబంధన మేరకు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వాసుదేవరెడ్డి, గన్‌రెడ్డి ఆదిరెడ్డి, సమ్మయ్య, నరేందర్‌కుమార్, చంద్రారెడ్డి, సూర్య పాల్గొన్నారు.

ఎర్రగుంటపల్లి గ్రామస్తుల ఔదార్యం

కాటారం, ఆగస్టు 25 : మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో ఖమ్మం చంద్రయ్య అనే వ్యక్తి మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. 'మా పల్లె.. మా కుటుంబం' అనే నినాదంతో ఇతర గ్రామాలకు స్ఫూర్తి చాటారు. గ్రామస్తులంతా కలిసి తమకు తోచినంత విరాళం పోగు చేసుకొని బాధిత కుటుంబానికి ఆదివారం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గౌరోజు శ్రీనివాస్, ఊరుగొండ లింగయ్య, రవి, సురేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

కోతుల దాడిలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 25 : భూపాలపల్లిలోని జంగేడుకు చెందిన దుబాసి లక్ష్మీరాజం(70)పై కోతుల గుంపు దాడి చేయగా, గాయాలయ్యాయి. లక్ష్మీరాజం ఆదివారం ఉదయం ఇంటి ముందు ఉన్న బావి వద్ద స్నానం చేసి ఇంట్లోకి వెళ్లే క్రమంలో ఒక్కసారిగా కోతుల గుంపు అతడిపై దాడి చేశాయి. దీంతో తీవ్రగాయాలపాలైన అతడిని వెంటనే భూపాలపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పట్టణంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, రోజు చిన్న పిల్లలు, పెద్దలపై దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయని, అధికారులు వెంటనే స్పందించి, కోతుల బెడద నుంచి కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జాతీయ రహదారిపై గుంతలు

పట్టించుకోని అధికారులు

గోవిందరావుపేట, ఆగస్టు 25 : మండలంలోని చల్వాయి గ్రామంలో జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అధిక లోడ్‌లతో ఇసుక లారీలు వెళ్లడం వల్ల రోడ్డంతా ఎత్తు వంపులుగా మారి ఇటీవల కురిసిన వర్షాలతో గుంతలు పడ్డాయి. దీంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. శనివారం సాయంత్రం ఓ వ్యక్తి బైక్‌పై వెళ్తూ అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వస్తున్న లారీ డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నప్పటికీ ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే, గుంతలు పూడ్చాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

చల్వాయి జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలు

కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న సతీశ్‌రెడ్డి

ములుగురూరల్, ఆగస్టు 25 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆదివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో రెడ్కో మాజీ చైర్మన్, మండలంలోని దేవగిరిపట్నం వాస్తవ్యుడు వై సతీశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్‌కు మొక్కను అందించి, ఆయన ఆశీస్సులను తీసుకున్నారు.

కేసీఆర్‌కు మొక్కను అందిస్తున్న సతీశ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఈర్ల సాగర్

రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

ములుగురూరల్, ఆగస్టు 25 : భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని బహుజన వికాస్ వేదిక చైర్మన్ ఈర్ల సాగర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొల్కొండ బుచ్చన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాగర్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు, సమాజాన్ని మేల్కొల్పే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రజా సంఘాల జేఏసీ నాయకుడు ముంజాల భిక్షపతిగౌడ్, మాట్లాడుతూ ఏజెన్సీలోనలి ఆదివాసీ గిరిజనులకు రాజ్యాంగ అవసరాలను తెలియపర్చాలన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మోతె రమేశ్, ప్రధాన కార్యదర్శిగా రాగుల శంకర్, ఉపాధ్యక్షుడిగా గద్దల రాజేందర్, కోశాధికారిగా అన్నాడీ అశోక్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో పోలెపాక యాకయ్య, రవీందర్, కక్కెర్ల ఐలయ్య పాల్గొన్నారు.

సెప్టెంబర్ ఒకటి నుంచి జిల్లాలో పశు గణన

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 25 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో వచ్చేనెల 1 నుంచి పశు గణన చేపట్టనున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గో పాలకృష్ణ మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21వ జాతీయ పశు గణన సంవత్సరంలో భాగంగా డిసెంబర్ 31 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, పెంపుడు కుక్కలు, ఇతర పశువుల వివరాలు సేకరిస్తారని తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు.. ఈ నెల 27 ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం లో సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమానికి అందరు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 25 : క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజమని భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సుభాష్‌కాలనీ మినీ స్టేడియంలో సాయి గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ లట్ట రాజబాబు, సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా గండ్ర హరీశ్‌రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ పూర్వక వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని సూచించారు. కౌన్సిలర్ మురళీధర్, పెద్ది పృథ్వీ, ఏ వెంకటస్వామి, వెంకటేశ్ పాల్గొన్నారు.

నేడు రామాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

ఏటూరునాగారం, ఆగస్టు 25 : మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ సన్నిధిలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను తొలిసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటల నుంచి కృష్ణుడికి అభిషేకాలు నిర్వహించనున్నారు. 10 గంటలకు పూజా కార్యక్రమాలు 12 గంటల నుంచి ఉట్టికొట్టే కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గోదావరి వద్ద భక్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై చక్రపాణి

సైబర్ నేరాలపై అవగాహన

కాళేశ్వరం, అగస్టు 25 : మహదేవపూర్ మండలం కాళేశ్వరం గోదావరి వద్ద ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో భక్తులు ఆదివారం సైబర్ నేరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రమేశ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉచిత పార్థివ వాహనాలు

ఏటూరునాగారం,ఆగస్టు 25 : జిల్లా వైద్యశాలలో ఎవరైనా రోగి చనిపోతే మృతదేహాన్ని వారి ఇంటికి చేర్చేందుకు ఉచిత అంబులెన్స్ వసతి కల్పించినట్లు జిల్లా 108 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మృతదేహాలను తరలించేందుకు ప్రైవేట్ అంబులెన్స్‌లో రూ.వేల చార్జీలు చెల్లించాల్సి వస్తున్నందున పేద వారికి సేవలు అందించేందుకు ఇటీవల నుంచి వైద్యశాలల్లో 108 అంబులెన్స్(ఉచిత పార్థివ వాహనం) కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. దీనిని జిల్లా వాసులు ఉపయోగించుకోవాలని సూచించారు. వివరాలకు 108, 9121232224 నంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 14 మంది అరెస్టు, ఒకరు పరారీ
- రూ.22,300 నగదు స్వాధీనం

వాజేడు, ఆగస్టు 25 : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 14 మందిని అరెస్టు చేశారు. వాజేడు ఎస్సై రుద్రరాపు హరీశ్ కథనం ప్రకారం.. మండలంలోని చింతూరు గ్రామ పంచాయతీ పరిధి లక్ష్మీపురం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అటవీప్రాంతంలో కొంతమంది గుమికూడి ఉండడం కనిపించింది. అక్కడికి వెళ్లగా పేకాడుతున్న వ్యక్తులు వారిని చూసి పారిపోతున్నారు. దీంతో పోలీసులు వారిని వెంబండించి 14 మందిని పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో మండలానికి చెందిన గుండెబోయిన శరత్, సయ్యద్ సర్వర్, బోల్లె రాంబాబు, అట్టం కృష్ణమూర్తి, లొడిగె సంతోష్, లోడిగె వెంకటనర్సయ్య, ముత్తెబోయిన సత్యం, తోలెం సుర్యనారాయణ, బోల్లె అవతారం, గుండెబోయిన చంద్రయ్య, గుండెబోయిన మోహన్‌రావు, మడప సాంబయ్య, బాగుతు మల్లయ్య, లోడిగె బగత్ ఉన్నారు. కాగా, తెల్లం నర్సింహారావు అనే వ్యక్తి తప్పించుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరి వద్ద నుంచి పేక ముక్కలతోపాటు రూ. 22,300 నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో సీఆర్పీఎఫ్ డీఎస్పీ సతీశ్‌కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న పేకముక్కలు, నగదు